www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231

తొలి తెలుగు విశ్వవిద్యాలయ వారపత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య బట్టు గంగారావు
కుల సచివులు

సంపాదకులు
డా. తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 1 | సంచిక :13 | 28-12-2020 | పుటలు : 4



అందరికీ నవ్వవత్సర శుభకామనలు !!
- నన్నయవాణి

## 'డయల్ అప్ నన్నయ' టోల్ ఫ్రీ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎక్కువ అనుబంధ కళాశాలలతో అతిపెద్ద విశ్వవిద్యాలయంగా ఉన్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ సమాచారాన్ని సులభంగా తెలియజేసేందుకు 'డయల్ అప్ నన్నయ' టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. మంగళవారం డయల్ అప్ నన్నయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయం ఈసీ హాల్‌లో నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై డయల్ అప్ నన్నయ టోల్ ఫ్రీ సేవలను ప్రారంభించి దీనికి సంబంధించిన వివరాలను తెలియజేసారు. డయల్ అప్ నన్నయ టోల్ ఫ్రీ నెంబర్ 1800 891 1801 ద్వారా విశ్వవిద్యాలయ సమాచారాన్ని ఉచితంగా తెలుసుకోవచ్చునని చెప్పారు. ప్రతి శనివారమూ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 01 గంట వరకు డయల్ అప్ నన్నయ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే ప్రతి నెలలోనూ మూడవ బుధవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01 గంట వరకు విశ్వవిద్యాలయ అధికారులంతా డయల్ అప్ నన్నయ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. వివిధ సందేహాలను సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి అభ్యర్థులు పరిష్కారాలను తెలుసుకోవచ్చునని చెప్పారు. విద్యార్థులు, అనుబంధ కళాశాల అధ్యాపకులు, పరిశోధకులు ఎవరైన టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునని చెప్పారు. తరువాత డయల్ అప్ నన్నయ టోల్ ఫ్రీ కి వచ్చిన కాల్స్‌కు వీసీ, రిజిస్ట్రార్ సమాధానాలనిచ్చారు. డయిల్ అప్ నన్నయ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మంచెం శ్రీనివాసరావును వీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్యబట్టు గంగారావు, ప్రినిపాల్స్ ఆచార్య ఎస్.టేకి, డా.వి. పెర్సిస్, డా.కె.రమణే శ్వరి, డీన్స్ డా.ఎ.మట్టా రెడ్డి, డా.ఎం.కమల కుమారి, డా.ఎన్.ఉదయ భాస్కర్, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా.బి.కెజియా రాణి, ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.పి.వెంకటేశ్వరరావు, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎస్.లింగారెడ్డి, లీగల్ ఆఫీసర్ నందెపు నాగేంద్రరావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డా.బి.రామ్ గోపాల్ పాల్గొన్నారు.



విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తున్న వీసీ



చీకటికి చురక పెడుతుందిలే
చిన్న మిణుగురు పురుగు!

మొండి వానను ఆపుతుందిలే
రెండుమూరల గొడుగు!

మంచి ఏ కొంచెమైనా చాలు
మార్పు తేవాలంటే...!!

- ఆచార్య సి.నారాయణరెడ్డి.

## నన్నయ వీసీని కలిసిన ఆచార్య కృష్ణమాచారి



నన్నయ వీసీని కలిసిన ఆచార్య కృష్ణమాచారి

స్వామి రామనంద్ తీర్థ మరత్వాడా యూనివర్సిటీ, నాందేడ్ మహారాష్ట్ర కు చెందిన జీయాలజీ ఆచార్యుడు ఎస్.కె.జి. కృష్ణమాచారి ఆదికది నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావును మర్యాదపూర్వకంగా కలిసారు. విశ్వవిద్యాలయంలో బుధవారం వీసీ కార్యాలయంలో ఆయనను కలిసి అభినందనలు తెలియజేసారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అభివృద్ధి అంశాలపై చర్చించారు. ప్రముఖ జియాలజీ ఆచార్యులు మొక్కా జగన్నాథరావు నన్నయ విశ్వవిద్యాలయం వీసీగా బాధ్యతలు నిర్వహిస్తూ విశ్వవిద్యాలయాన్ని విద్యాపరంగా అభివృద్ధిపథంలో నడిపించటం హర్షనీయమని కృష్ణమాచారి అన్నారు. స్వామి రామనంద్ తీర్థ మరత్వాడా యూనివర్సిటీలో ఉన్న అమెరికన్ అసోసియేషన్ ప్రోఫిషనల్ జియాలజిస్ స్టూడెంట్ చాప్టర్‌ను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో అనుసంధానం చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. నన్నయ విశ్వవిద్యాలయ జియాలజీ విభాగానికి సంబంధించిన అన్ని సహాయ సహకారాలనూ అందిస్తామని చెప్పారు. ఇటీవల కాలంలో జియాలజీలో వస్తున్న నూతన అంశాలపై వీరు చర్చించుకున్నారు. దీనిలో ఐక్యుఎసి ఎక్సిక్యూటివ్ కోఆర్డినేటర్ డా.కె.వి.స్వామి పాల్గొన్నారు.

## నన్నయ బ్లడ్ డోనార్ హబ్ ప్రారంభం

### సీఎం జన్మదినోత్సవ వేడుకలో నూతన ఆవిష్కరణ

### వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు



బ్లడ్ డోనార్ యాప్‌ను ప్రారంభిస్తున్న వీసీ జగన్నాథరావు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం బ్లడ్ డోనార్ హబ్‌ను ప్రారంభించామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. సోమవారం విశ్వవిద్యాలయంలో సీఎం జగన్మోహనరెడ్డి పుట్టినరోజు వేడుకలలో భాగంగా ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన బ్లడ్ డోనార్ మొబైల్ యాప్ మరియు వెబ్‌సైట్‌లను వీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జననేత జగన్మోహనరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో ఎక్కడాలేని విధంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో బ్లడ్ డోనార్ హబ్‌ను ఏర్పాటు చేసామని చెప్పారు. అత్యవసర పరిస్థితులలో రక్తం అవసరమైన అభ్యర్థులు ఈ బ్లడ్ డోనార్ మొబైల్ యాప్ మరియు వెబ్‌సైట్‌లను ఉపయోగించి డోనార్లను నేరుగా సంప్రదించి రక్తాన్ని పొందవచ్చునని అన్నారు. బ్లడ్ డోనార్ హబ్‌లో ఇప్పటివరకూ ఆరు వేలమంది డోనార్లు రక్తాన్ని అందించాడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మరింత మంది డోనార్లు దీనిలో భాగస్వామ్యమై లైవ్‌బ్లడ్ డోనార్లతో రక్తదానం చేయించి ప్రాణాలను నిలబెట్టాలన్నదే లక్ష్యమని తెలిపారు. ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా.బి.కెజియారాణి ప్రోత్సాహంతో బిటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు గోపాల్, వినోద్, నీరజ్, తన్వితలు బ్లడ్ డోనార్ యాప్ మరియు వెబ్‌సైట్‌లను రూపొందించారని వారిని అభినందించారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని వీసీ పిలుపునిచ్చారు. తరువాత మొబైల్ యాప్‌ను ఉపయోగించి బ్లడ్ డోనార్‌కు వీసీ ఫోన్ చేసి మాట్లాడి యాప్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అధికారులు డా.బి.కెజియారాణి, డా.వి.పెర్సిస్, డా.కె.సుబ్బారావు, ఆచార్య వై.శ్రీనివాసరావు, డా.బి.జగ న్మోహనరెడ్డి, డా.ఎ.మట్టారెడ్డి, డా.ఎన్.ఉదయ భాస్కర్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారులు పాల్గొన్నారు.






క్రిస్మస్, ముక్కోటి ఏకాదశి బాగా జరుపుకున్నారు కదా!! అయితే కొత్త సంవత్సరం, సంక్రాంతికి బయలు దేరండి.. మిమ్మల్నే... మాస్క్, శానిటైజర్స్, డిస్టెన్స్... జాగ్రత్తలు పాటించాలి సుమా !!

# సంపాదకీయం

నన్నయవాణి 13, 28-12-2020

# ఆహ్వానం




*Every thing is Flux*

అని ఆంగ్లంలో ఒక మాట ఉంది. ప్రతీది ప్రవాహ శీలమైందని అర్థం. నేను ఈ రేవులో ఈ నీటిలోనే స్నానం చేస్తాను.. అంటాడు.పచ్చి అబద్ధం.రేవు అదేనేమో కానీ నీరు అది కాదు.నిన్నటి నీరు వేరు.ఇవాళ్టి నీరు వేరు.

కాదు... ఉదయం నీరు వేరు, ఇప్పుడు నీరు వేరు.

అలాక్కూడా కాదు... గట్టు మీద ఉన్నప్పుడు నీరు వేరు. దిగినప్పుడు నీరు వేరు.

ఇంకొకమాట... మునిగినప్పుడు నీరు వేరు, పైకి లేచినప్పుడు నీరు వేరు.... అంటే... మునిగి లేచిన ప్రతిసారీ ఒక క్రొత్త నీటిలో స్నానం చేస్తున్నామన్నమాట. నిన్నటిలా ఈరోజు ఉండదు. అసలు ఉదయంలా సాయంత్రం ఉండదు.క్రొత్త విషయాలను ప్రోది చేసుకుంటూ ఎన్నో అనుభవాల్ని మూట కట్టుకుంటూ క్షణక్షణానికి మారిపోతుంటాం మనం.

"లేదు నేను ఇలాగే ఉండి పోతాను" అంటే చరిత్ర మనల్ని ఇవాల్టి నుంచి రేపటికి బలవంతంగా ఈడ్చుకుని వెళ్లిపోతుంది. దానినే మనం కాలం అంటాం. తేదీలు వారాలు నెలలు గడిచిపోయిన 12 మాసాల క్యాలెండర్ ని ప్రక్కన పెట్టేస్తాం.క్రొత్త రోజు మొదలవుతుంది.

పెరట్లో మొక్క రోజూ ఒకలాగానే కనిపిస్తుంది... కానీ కొన్ని ఆకుల్ని రాల్చి క్రొత్త చిగుళ్ళను సంతరించుకుంటుంది. మౌనంగా ఎదిగి పోతూ ఒదిగి ఉండమని సందేశాన్నిస్తుంది.

మన ఊళ్లో బడి అరుగుమీద కూర్చుని అక్షరాలు దిద్దిన నాటినుంచి నేటి విశ్వవిద్యాలయం వరకు ఎన్ని పుస్తకాలు చదివి ఉంటాం. నిన్నటి పాఠం తిరిగి ఈరోజు మళ్లీ చెప్పడానికి లేదు కాబట్టి , మాస్టార్లు ఎన్ని పుస్తకాలు చదివి ఉంటారు. మనిషి ప్రతిరోజు మారిపోతూ ఉంటాడు. మనిషే కాదు సకల చరాచర ప్రకృతి స్వరూపమే అంత !

జ్ఞాన పిపాసువైన మనిషిని కాలం మహోన్నతునిగా మారుస్తుంది. అప్పుడే... చదువులన్నీ విద్యార్థిని గొప్ప విజయాలవైపునకు నడిపిస్తాయి. ఆచరించి చూపువాడే ఆచార్యునిగా మిగులుతాడు.

మంచి చేయటంలోనే నిమగ్నమైన వాళ్లకు మంచివాళ్లుగా ఉండటానికి తీరిక కుదరదు.

అదే కాలం గొప్పతనం ! ఆరాకుల కాలచక్రం కళ్ళముందు గిర్రున తిరిగిపోతుంది. మనం ముందుకు వెళ్ళటం కోసం...
క్యాలెండర్లో కాగితాల్ని వెనక్కి మడుస్తాం !


**మరొక కొత్త ఏడాదిని**

**ఆనందంగా ఆహ్వానిద్దాం!!**

# అసామాన్యుని ఆత్మకథ పుస్తకం



గూర్జియేఫ్ పూర్తి పేరు... జార్జి ఇవనోవిచ్ గూర్జియేఫ్. ఆయన పర్షియా సరిహద్దు ప్రాంతమైన ఉత్తర ఆర్మీనియాలో జన్మించారు. ఆయన తండ్రి గొప్ప వ్యక్తిగా,వక్తగా,కవిగా అందరికీ పరిచయం. తండ్రి వద్దనే చదువు కున్నాడు. గొప్ప గురువు దగ్గర చదువు కునే అవకాశం లభించింది. అనేక వృత్తుల్లో ప్రావీణ్యం సంపాదించి అసాధారణమైన ప్రజ్ఞావంతులయ్యారు. తండ్రి చివరి మాటను చెప్పి.. ఇది జ్ఞాపకం పెట్టుకో.. అన్నారు. "నేను నీకు ఎటువంటి ఆస్తిపాస్తులు ఇవ్వకుండా వెళ్లి పోతున్నందుకు నన్ను క్షమించు. ఈ ఒక్క వాక్యం నీకు ఇస్తున్నాను. అది ఏమిటంటే ఇతరులు నీకు కోపం కలిగిస్తే వారితో నెమ్మదిగా చెప్పు.. ఇరవైనాలుగు గంటల తర్వాత, నేను మీ దగ్గరకు వచ్చి మీకు సమాధానం ఇస్తాను,అను. ఆ ఇరవై నాలుగు గంటలు వారి కోసం ఓర్పుతో వేచి ఉండు. నీ మనసులో ఏది కలిగితే అది చెప్పు, అది చెయ్యి, అని చెప్పి... ఇక నుంచి ప్రతి క్షణం నీ సంగతి నువ్వే చూసుకో.నీ జీవితాన్ని నువ్వే సరిదిద్దుకుని నడుపుకో" అన్నారు. ఇది చిత్రమైన సలహా. కానీ అది ఆయన జీవితాన్నే మార్చేసింది. గూర్జియేఫ్ కి తండ్రి నుంచి సంక్రమించిన ఆస్తి మరొకటి వుంది... అది అందంగా కథలు చెప్పటం. దానిలో శ్రోతలు లీనమయ్యే వారు. తన వంటి అన్వేషకులతో కలిసి దేశాలు, ఖండాలు తిరిగారు. అనేక సాహసయాత్రలు చేశారు.విశ్వ విజ్ఞా నంతో పాటు,మార్మిక శక్తుల గురించి తెలుసుకుని జీవిత అనుభవాన్ని పొందారు. వ్యక్తి మనోవికాసానికి అవసరమైన జ్ఞానాన్ని గురువో, మార్గ దర్శకుడో కలగజేయవలసి ఉంటుం దంటారాయన. ఆయన బోధల సారాంశం "ఆత్మపరిశీలన". తత్ఫలితంగనే అభివృద్ధి కలుగు తుందంటారు. ప్రతి ఒక్కరు తమ యెడల తాము నిజాయితీగా ఉండాలంటారు.' 'నిజాయితీ" అనేది మాట మాత్రంగా కాక,నిజంగా ఉండా లంటారు. అది తనను తాను చీల్చుకుని, తన చర్మాన్ని తాను ఒల్చుకుని చూసు కోవటం వంటిది. ఆవిధంగా అంతర్వీక్షణ సాగాలి. అప్పుడే అసలు తామేమిటో తమకు తెలుస్తుం దంటారు. ఆయన ఏమి బోధించారో ఆవిధంగా జీవించారు. గూర్జియేఫ్ రచనలు,జీవితం,తత్వం తప్పనిసరిగా చదివితీరాల్సిందే.




# నన్నయలో వైఎస్ జన్మదినోత్సవ వేడుకలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ బోధనేతర సిబ్బంది ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలో ఏర్పాటుచేసిన సీఎం పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలను తెలియజేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే ముఖ్యమంత్రిగా బాధ్యతలను స్వీకరించి దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నారని అన్నారు. ముఖ్యంగా విద్యారంగంలో అమ్మఒడి, జగన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన వంటి పథకాలు విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహకంగా ఉంటున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు వైఎస్ జగన్మోహనరెడ్డి చేస్తున్న కృషి హర్షనీయమని అన్నారు. భవిష్యత్‌లో రాష్ట్రాభివృద్ధికి మరింత సీఎం జగన్‌తో కలిసి మనమంతా సమిష్టిగా కృషిచేయాలని తెలిపారు. సమర్థవంతమైన నాయకుడిగా జగన్మోహనరెడ్డి మరిన్ని విజయాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్, మనోహర్, ఆయా విభాగాల బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




# కొత్త సంవత్సరం !

సాగిపోయే కాలామా
నిలువ లేని నిమిషమా
క్షణం క్షణం గతిస్తోంది
నేడు అన్నది నాది కాదు
రేపు అన్నది నీది కాదు
గడిచిన జ్ఞాపకాలను
వదిలి వేస్తూ
కొత్త ఆశలకు ఊపిరి పోస్తూ
ప్రతి క్షణం
నిలుస్తుంది జీవితాంతం
ఓ కొత్త అభ్యదయంలోకి
అడుగు వేస్తూ
నిన్నటి వరకు నేర్చుకున్నాం
రేపటి కోసం ఆలోచిద్దాం
మారి పోయేది మన ఆలోచనలే..
మారి పోనిది కాలం కాదు
కొత్త ఉత్సాహాన్ని మదిలో నింపుకో !
కొత్త ఆశలు మదిలో చిగురింపచేసుకో !!



ఇరుకుల సాయి ప్రీతి
ఎంఎస్‌సి అప్లయిడ్ మాథ్స్



## మంచిమాట

సంగచ్ఛధ్వం సంవదధ్వం
సంవో మనాంసి జానతామ్!
దేవాభాగం యధా పూర్వే
సంజానానాం ఉపాసతే!!

మనం అందరం కలిసి నడుద్దాం. కలసి పలుకుదాం. మన మనసులు ఒకటిగా చేసుకుందాం. మన పూర్వులు ఈ విధంగానే తమ కర్తవ్యాలను నెరవేర్చుతూ దేవతలుగా కీర్తింపబడ్డారు.




# విద్యార్థి లోకం

## ప్రతిభా వాణి

## చిలకమర్తి లక్ష్మీ నరసింహం

(1867 - 1946)




*రాజమహేంద్రవరంలో రాజారామమోహనరాయ్ పేరిట హరిజనుల కోసం ఒక పాఠశాలను స్థాపించి 13 ఏళ్లు నడిపిన సంఘ సంస్కర్త, కవి, రచయిత చిలకమర్తి లక్ష్మీ నరసింహం గారు. భారతదేశ సాంఘిక పరిస్థితులు 1915 నాటికి గాంధీజీకి అవగతమయ్యాయి. అంతకు పదేళ్లకు ముందుగానే చిలకమర్తివారి హరిజన పాఠశాల స్థాపన వారి దేశభక్తికి, సంస్కారాభిమానానికి నిదర్శనం!! దేశమాత, మనోరమ , సరస్వతి వంటి గొప్ప పత్రికల్ని నిర్వహించారు. బిపిన్ చంద్రపాల్ రాజమహేంద్రవరంలో చేసిన ఉపన్యాసాలకు చిలకమర్తి వారే అధ్యక్షం వహించారు. 'భరతఖండంబు చక్కని పాడియావు….' అనే ప్రసిద్ధ పద్యం ఆ సందర్భంలో, ఆ సభలో చెప్పినదే. బంకించంద్రఛటర్జీ తో పోల్చదగిన తెలుగు నవలా రచయితగా గణనకెక్కారు. 'గయోపాఖ్యానం' వారి ప్రసిద్ధ నాటకం. 'గణపతి' ప్రసిద్ధ హాస్య నవల. ప్రహసనాలు విశేషమైన రచనలు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం గారు చిలకమర్తికి ప్రాణమిత్రులు. చిలకమర్తి వారి ఆత్మకథ ఆధునిక మహాకావ్యం. అది తెలుగువెలుగు,దారి దివ్వె. రాజమహేంద్రవరం ఆయన కార్యక్షేత్రం. వారి మనుమలు శ్రీ పెరుమాళ్ళ రఘునాథ్ బహూకరించిన చిలకమర్తివారి అపురూపమైన చిత్రపటం విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయంలో దర్శనమిస్తుంది. శ్రీ చిలకమర్తి లక్ష్మీ నరసింహం గారికిదే నన్నయ వాణి అక్షర నీరాజనం!!*

# ప్రకృతి ఒడిలో విద్యావిజయాలు

వాణీనివాసం, రాజమహేంద్రి కిరీటం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం. రాష్ట్రంలో అతిపెద్ద విశ్వవిద్యాలయంగా, లక్షల విద్యార్థులున్న విద్యాలయంగా పేరు పొందిన నన్నయ విశ్వవిద్యాలయంలో యూజి, పీజి కోర్సులు పూర్తి చేసుకోవడం ఎంతో గర్వంగా ఉంది. ప్రకృతి ఒడిలో, పరిసరాలలో ఏర్పాటైన నన్నయ విశ్వవిద్యాలయంతో అనుబంధం 2014లో మొదలైంది.

ఉభయగోదావరి జిల్లా ప్రజల పోరాటం, విద్యార్థుల ఆశలతో ఏర్పాటైన విశ్వవిద్యాలయం నేడు లక్షల విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నది. వృక్షశాస్త్రంలో మాస్టర్ డిగ్రీ చేయడానికి ఇంతకంటే మంచి ప్రకృతిఒడి దొరకదని నా అభిప్రాయం. ప్రారంభించిన అతి తక్కువ రోజుల్లోనే ఎంతో అభివృద్ధి సాధించిన ఏకైక విశ్వవిద్యాలయం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం. ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు విశ్వవిద్యాలయాన్ని విజయపథంలో ముందుకు నడిపిస్తున్నారు. 2014లో అనుబంధ కళాశాలలో చదువుతున్నప్పుడు విశ్వవిద్యాలయం మొదటి పరిచయం. అప్పటి వరకు విశ్వవిద్యాలయం గురించి తెలియదు, కానీ కొత్తలోనే విశ్వవిద్యాలయం గురించి మొత్తం తెలుసుకున్నాను. 2014 యూజిలో మొదటిసారి వర్సిటీకి వచ్చినప్పటికి, ఇప్పటికి విశ్వవిద్యాలయానికి వచ్చినప్పటికి మధ్య జరిగిన అభివృద్ధి వర్ణనాతీతం.

2017 పీజి ప్రవేశాల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సీట్ వచ్చినప్పటికీ, నన్నయ విశ్వవిద్యాలయాన్ని ఎంపిక చేసుకున్నాను, కారణం నన్నయ వర్సిటీ పై ఉన్న గౌరవం, గోదావరి విద్యాలయం మనది అనే ఒక మమకారం.



స్ఫూర్తి

విద్యార్థులంతా నన్నయ విశ్వవిద్యాలయాన్ని ఇష్టపడడానికి కారణం డా. బి. ఆర్. అంబేద్కర్ కేంద్రీయ గ్రంథాలయం, విశాలమైన ఆవరణలో, విశాలమైన భవనం అది, లక్షల పుస్తకాలతో, వేల విద్యార్థులతో కిటకిటలాడే ఆ గ్రంథాలయం మా పురోగతిగా చెప్పు కోవాలి.

పీజి మొదటి సంవత్సరంలోనే ఏపీసెట్ 2018లో ఉత్తీర్ణత సాధించడానికి కారణం వృక్షశాస్త్ర విభాగంలో డా.పద్మావతి గారి ప్రోత్సాహం. నాటి పీజి డిగ్రీ పూర్తి చేయడానికి చాలా ఉపయోగపడింది. సహాయ ఆచార్యులు డా.ఎల్. ముత్యాల నాయుడు డా. కొల్లి శామ్యూల్ కుమార్, డా. ఎం. ప్రజ్ఞ గార్ల సహాయసహకారాలు నేటికి మరువలేనివి.

పిజి పూర్తి చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డ్ ప్రాజెక్ట్‌లో పనిచేయడం గొప్ప అవకాశం, దాని నుండే నా అకాడమిక్ ప్రాజెక్ట్‌ని పూర్తి చెయ్యడం జీవవైవిధ్యం పై మక్కువ, జ్ఞానాన్ని పెంచాయి.

నన్నయ వర్సిటీలో పీజి పూర్తి చేసి, ఏపీ సెట్ అర్హత సాధించిన నాకు చాలా కళాశాలల్లో డిగ్రీ అధ్యపకునిగా అవకాశాలు వచ్చాయి.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థలో సాంకేతిక సహాయకునిగా పనిచేయడానికి విశ్వవిద్యాలయంలో నేర్చుకున్న నైపుణ్యాలు ఇప్పుడు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయి.

జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి విశ్వవిద్యాలయాలు ఎంతగానో అవసరం. నాకు ఈ రోజు ఈ స్థాయిని కల్పించిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి జీవితాంతం రుణపడి ఉంటాను. ప్రస్తుత ఉప కులపతివర్యులు ఆచార్య మొక్కా జగన్నాథరావుగారు, రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగా రావు గారి ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధిగాంచి, రాష్ట్రంలో, దేశ స్థాయిలో మంచి పేరు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను

**- బి. సందీప్., ఎమ్.ఎస్.సి., వృక్షశాస్త్రం.**
**సాంకేతిక సహాయకులు,**
**ఏపీ పౌరసరఫరాలసంస్థ,**
**కాకినాడ.**

# సామాజిక సర్వే రిపోర్ట్ ఆవిష్కరించిన వీసీ




సర్వే రిపోర్టును ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగం ఆచార్యులు ఆచార్య ఎస్.టేకి, సాహిత్యవేత్త సన్నిధానం శాస్త్రి సంయుక్త ఆధ్వర్యంలో "రాజమహేంద్రవరంలోని తుమ్మలోవ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల సామాజిక మరియు ఆర్థిక విశ్లేషణ" చేపట్టారని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం సర్వే రిపోర్టును వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ రాజమహేంద్రవరంలోని తుమ్మలోవ వీధిలో సామాజిక, ఆర్థిక అంశాలపై యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఈ సర్వే నిర్వహించడం జరిగిందని అన్నారు. సర్వే రిపోర్ట్ ప్రకారం ఈ వీధిలో మగ మరియు ఆడపిల్లలు సమానంగా ఉండటం అభివృద్ధికి చిహ్నమని తెలిపారు. అక్షరాస్యులు 85 శాతం మంది ఉన్నారని, ఉన్నత విద్యను అభ్యసించే వారు అధికంగా ఉన్నారని చెప్పారు. కష్టపడేతత్వం, పిల్లలను విద్యా ఉద్యోగాలలో ప్రావీణ్యులను చేయడం వంటి విషయాలలో ముందున్నారని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, మొక్కలను పెంచడం వంటి కార్యక్రమాలు చేస్తుంటారని తెలిపారు. సన్నిధానం శాస్త్రి ఈ వీధిని దత్తత తీసుకొని సామాజిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నారని అభినందనలు తెలియజేసారు. సర్వేలో గుర్తించిన అంశాలను సమస్యలను నివృత్తి చేసుకుంటూ ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు మాట్లాడుతూ సామాజిక సర్వేని నిర్వహించిన ఆచార్య ఎస్.టేకి, డా.ఎం.రమేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ బట్టు గంగారావు, సన్నిధానం శాస్త్రి, లయిన్స్ క్లబ్ మేనేజింగ్ డైరెక్టర్ డా.కలపటపు శ్రీలక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి, లీగల్ ఆఫీసర్ నందెపు నాగేంద్రరావు, డా.ఎన్.ఉదయ్ భాస్కర్, డా.ఎం.రమేష్, డా.పద్మవల్లి, డా.అలిస్ జోయ్, రవిశంకర్, ఐ.ఎస్.ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాస్త్రాలకు గణిత శాస్త్రం అమ్మవంటిది

## వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు

అన్ని శాస్త్రాలకు గణిత శాస్త్రం అమ్మవంటిదని ఎంతో విస్తృత పరిధి, ప్రాధాన్యం గణితశాస్త్రానికి ఉంటుందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జయంతి మరియు జాతీయ గణితశాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ మేథమెటికల్ సైన్సెస్ అనే అంశంపై జాతీయ వెబినార్‌ను నిర్వహించారు. విశ్వవిద్యాలయం గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ వెబినార్‌కు డా.కె.రేవతి వ్యవహరించారు. దీనికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ వంటి గణితశాస్త్ర మేథావిని ప్రపంచానికి అందించిన గొప్ప దేశం భారతదేశమని అన్నారు. ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశానికి గణితశాస్త్రంలో ఒక ప్రత్యేక స్థానం ఉందని చెప్పారు. సైన్స్, ఆర్ట్స్, ఎడ్యుకేషన్ వంటి అన్ని శాస్త్రాలలో గణితశాస్త్రం విశిష్టపాత్రను పోషిస్తుందని తెలిపారు. చిన్న వయస్సులోనే తన విజ్ఞానంతో ప్రపంచ దృష్టిని ఆకర్షించిన రామానుజన్‌ను నేటితరం విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తరువాత గణితశాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ చేసిన కృషిని గురించి ఆచార్య కె.కేశవరెడ్డి జె.ఎన్.టి.యూ అనంతపూర్, డా.జి.నానాజీరావు ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, డా.కె.రేవతి, టి.శ్రీనివాసరావు, డా.వి.మల్లిప్రియ, కె.గీతాలక్ష్మీ, డా.ఎల్.సుజాత తదితరులు పాల్గొన్నారు.




గణితశాస్త్ర వెబినార్ లో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

# ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం - ఎంఎస్ఎన్ క్యాంపస్
## కాకినాడ



కందుకూరి వీరేశలింగం సమకాలికులైన వదాన్యులు **శ్రీ మల్లాడి సత్యలింగం నాయకర్** గారి పేరు మీదుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం కాకినాడ క్యాంపస్ గా1977లో ప్రారంభించబడి విశేషమైన కీర్తి గడించింది. గోదావరి జిల్లాల కోసం ప్రత్యేకంగా ఏర్పడిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఈ క్యాంపస్ 2017 లో విలీనమై మరిన్ని కొత్త కోర్సులతో, హాస్టల్ సౌకర్యాలతో కాకినాడ తిమ్మాపురంలో 50 ఎకరాల విస్తీర్ణంలో పర్యావరణ హితంగా పచ్చదనంతో విద్యా పరిమళాలతో వర్ధిల్లుతోంది. ఈ ప్రాంగణం చిరకాల వాంఛ అయిన మెన్స్ హాస్టల్, కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు త్వరలో ముగియనున్నాయి. క్యాంపస్ డ్రైవ్స్ నిర్వహించి విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాం. ఎన్ఎస్ఎస్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.








### ఆచార్య తుపాకుల అశోక్
**ప్రత్యేకాధికారి, ఎంఎస్ఎన్. క్యాంపస్**

విశ్వ విద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్ 50 ఎకరాల్లో విస్తరించి ఉంది. నన్నయ విశ్వ విద్యాలయంలో విలీనం చేసిన తర్వాత రెండు కోర్సులను ప్రారంభించాం. వి.సి. గారి సహకారంతో మరిన్ని కోర్సులు ప్రారంభిస్తాం. ఈ ప్రాంగణం చిరకాల వాంఛ అయిన బాయిస్ హాస్టల్, కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు త్వరలో ముగుస్తాయి. ప్రాంగణ ఎంపికల కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాం. ఎన్ఎస్ఎస్ ద్వారా సేవా కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నాం.



ఆచార్యులు **30**

జాతీయ అంతర్జాతీయ సదస్సులు **10**

కంప్యూటర్ ల్యాబ్స్ **02**

లాంగ్వేజ్ ల్యాబ్ **01**

జాబ్ మేళాలు **03**



**12,000 పుస్తకాలతో విశేషమైన గ్రంథాలయం**




| కోర్సు | స్థాపన | సీట్లు |
|---|---|---|
| ఎంఏ ఇంగ్లీష్ | 1977 | 30 |
| పొలిటికల్ సైన్స్ | 1977 | 30 |
| ఎంఎ పబ్లిక్ అడ్మినిస్ట్రేట్ | 1977 | 30 |
| మాస్టర్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేట్ | 1994 | 60 |
| మాస్టర్ అండ్ కంప్యూటర్ అప్లికేషన్స్ | 2005 | 60 |
| ఎంఎ ఎకనామిక్స్ | 2005 | 30 |
| ఎం.కామ్ | 2019 | 30 |
| ఎంఎస్సి మేథమెటిక్స్ | 2019 | 30 |




**హాస్టల్ సదుపాయం కలదు**

**మెన్స్**

**ఉమెన్స్ ప్రత్యేకంగా**

